ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్మార్ట్ ఎడిషన్
AFTERNOON 2PM
సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 81 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-
బుధవారం 23 అక్టోబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepalligudem, Kadapa, Ongole

GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA

## ఏపీ క్యాబినెట్ భేటీ ప్రారంభం.. పలు కీలక అంశాలపై చర్చ

ఏపీ క్యాబినెట్ భేటీ ప్రారంభమైంది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం కొనసాగుతోంది.



**అమరావతి, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ క్యాబినెట్ భేటీ ప్రారంభమైంది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ సమావేశం కొనసాగుతోంది. పలు కీలక అంశాలపై ఈ భేటీలో చర్చ జరుగుతోంది. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, వైకాపా ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన రూ.3,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు, ఆలయాల్లో పాలకమండళ్ల నియామకంలో చట్ట సవరణ, నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు ప్రతిపాదన, ఉచిత ఇసుక, మద్యం విధానం, టెక్స్టైల్ పాలసీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించనున్నారు. శారదా పీఠానికి జగన్ ప్రభుత్వం కట్టబెట్టిన విలువైన భూములను వెనక్కి తీసుకునే అంశంపైనా చర్చ జరిగే అవకాశముంది.

# శారదాపీఠం భూ కేటాయింపులు రద్దు .. ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు

శారదాపీఠం భూ కేటాయింపులు రద్దు.. ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు



**అమరావతి, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్చార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖకు చెందిన వివాదాస్పద పీఠాధిపతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి జగన్ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిన 15 ఎకరాల అత్యంత విలువైన భూమిని వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ తన గురువు, అత్యంత సన్నిహితుడైన స్వరూపానందేంద్ర కోరిందే తడవుగా.. భీమిలి పట్టణాన్ని ఆనుకుని కొత్తవలస గ్రామ పరిధిలో, సముద్ర తీరానికి దగ్గర్లో రూ.కోట్ల విలువ చేసే భూమిని ఎకరం రూ.లక్ష చొప్పున అడ్డగోలుగా ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూ కేటాయింపులపై సమీక్షలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం దీన్ని గుర్తించింది. శారదాపీఠానికి భూముల కేటాయింపును రద్దు చేయాలని నిర్ణయించింది.

## రేపటికి తీవ్ర తుపానుగా 'దానా'.. గంటకు 15 కి.మీ వేగంతో ముందుకు..

తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను రేపటికి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.



**అమరావతి, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను రేపటికి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాములోపు తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. పూరీ (ఒడిశా), సాగర ద్వీపం (పశ్చిమబెంగాల్) మధ్య భితార్కానికా, ధమ్రా సమీపంలో తీరం దాటనున్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటల్లో తుపాను గంటకు 15 కి.మీ వేగంతో ముందుకు కదులుతోందని తెలిపింది. ప్రస్తుతం పరదీప్ (ఒడిశా)కి 520 కి. మీ., సాగర్ ద్వీపానికి 600 కి. మీ. ఖేపుపరా (బంగ్లాదేశ్)కి 610 కి.మీ దూరంలో దానా తుపాను కేంద్రీకృతమైనట్లు వెల్లడించింది. దీని ప్రభావంతో నేటి మధ్యాహ్నం నుంచి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని తీర ప్రాంతం వెంబడి గంటకు 80- 100కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. బుధ, గురువారాల్లో సముద్రం అలజడిగా ఉంటుందని.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ సూచించారు.

## నాగార్జున పరువు నష్టం దావా.. రిప్లై ఫైల్ చేసిన కొండా సురేఖ తరపు న్యాయవాది

మంత్రి కొండా సురేఖపై ప్రముఖ సినీనటుడు నాగార్జున వేసిన పరువునష్టం దావాపై నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణజరిగింది.



**హైదరాబాద్,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** మంత్రి కొండా సురేఖపై ప్రముఖ సినీనటుడు నాగార్జున వేసిన పరువునష్టం దావాపై నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ జరిగింది. మంత్రి కొండా సురేఖ తరపున అడ్వకేట్ గుర్మీత్ సింగ్ రిప్లై ఫైల్ చేశారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 30కి వాయిదా వేసింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో నాగార్జున ఆమెపై పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠ దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## కేటీఆర్ బాగోతం ప్రజలకు తెలుసు : కేంద్ర మంత్రి బండి సంజయ్

లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.



**హైదరాబాద్, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్నోటీసులపై ఆయన స్పందించారు. "నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులుఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగతఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే. అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయనబాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులనుఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం,న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం." అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## భూదాన్ భూముల బదిలీ.. ఈడీ విచారణకు హాజరైన ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్

సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయానికి న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యారు.



**హైదరాబాద్,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయానికి న్యాయవాదితో కలిసి విచారణకు హాజరయ్యారు. మీడియా కంటపడకుండా ఉదయం ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల బదిలీపై ఈడీ విచారణ చేపట్టింది. ఇక్కడ రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాలను అక్రమంగా బదిలీ చేశారని ఆరోపణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్గా అమోయ్ కుమార్ పనిచేశారు. ఈ మొత్తం వ్యవహారంలో ఆయన పాత్రపై నిజానిజాలను తేల్చేందుకు విచారణకు హాజరుకావాలని ఈడీ ఇటీవల నోటీసులు ఇచ్చింది.

## బండి సంజయ్కు కేటీఆర్ లీగల్ నోటీసులు

కేంద్రమంత్రి బండి సంజయ్కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు.



**హైదరాబాద్,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** కేంద్రమంత్రి బండి సంజయ్కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారాల్లో తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ నోటీసులు ఇచ్చారు. వారంలోపు క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదన్నారు. హైదరాబాద్: కేంద్రమంత్రి బండి సంజయ్కు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్నోటీసులు పంపారు. ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ వ్యవహారాల్లో తనపై నిరాధార ఆరోపణలు చేశారంటూ నోటీసులు ఇచ్చారు. వారంలోపు క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదన్నారు.

## 'నాకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తా': ఏపీటిడ్కో ఛైర్మన్

ఏపీ టిడ్కో ఛైర్మన్ గా వేములపాటి అజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

**విజయవాడ,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ టిడ్కో ఛైర్మన్ గా వేములపాటి అజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఆర్టీసీ పరిపాల నా భవనంలోని తన ఛాంబర్ లో ఆయన టిడ్కో ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తదితరులు తరలివచ్చి అభినందనలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అజయ్ కుమార్ చెప్పారు. అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల వ్యవహారంలో గత వైకాపా ప్రభుత్వం లబ్దిదారుల పట్ల అమానవీయంగా వ్యహరించిందని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో టిడ్కో లబ్దిదారులకు న్యాయం జరుగుతుందన్నారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఆకలి కేకలతో అలమటిస్తున్న పారిశుధ్య కార్మికులు

ఒకపక్క పని ఒత్తిడి మరోపక్క అందని వేతనాలు..నాలుగు నెలలుగా అందని వేతనాలు.. వారి జీవితాలతో చెలనాటమాడుతున్న కాంట్రాక్టర్లు.. ఉన్నత అధికారులకు సైతం విన్నవించుకున్న గోడు.. ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోని వైనం..ఈ ప్రభుత్వంలో కూడా గత ప్రభుత్వ కాంట్రాక్టర్లది హవా ఈ అధికారికి చెప్పిన వారిని ఎవరు ఏమి చేసుకోలేరు అన్న ధీమా.ఇప్పటికే జిల్లా సర్వోన్నత గారిని కి విషయం తెలిసివిచారణ చేపడుతున్నట్లు సమాచారం







నంద్యాల, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): సరోజన ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు అందడం లేదు, వారు కలవని అధికారులు లేరు, ప్రజా ప్రతినిధులు లేరు ఆఖరికి మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని కూడా కలసి వినతి పత్రాన్ని అందజేశారు, కానీ ఇంతవరకు ఏ ఒక్క నాయకుడు కూడా వారి ఆవేదనను అర్థం చేసుకొని వేతనాలు సకాలంలో అందేలాగా చర్యలుసుకోలేదు, ఒక్క పూట అన్నం కోసం ఎదురుచూడడం అన్నచందంగా ఒక్క నెల జీతం కోసం వారు ఎదురుచూపులు ఎదురుచూపులు గాని మిగిలిపోయాయి. ఇప్పటికి నాలుగు నెలలు గడుస్తున్న ఏ ఒక్క కాంట్రాక్టర్ గాని అధికారి గాని పట్టించుకోవడం లేదు డాక్టర్లకు ఉన్నత అధికారులకు ఏ ఒక్క నెల జీతం సమయానికి అందకపోయినా కుటుంబ పరిస్థితి అగమ్య గోచారంగా ఉంటుంది అలాంటిది నాలుగు నెలలు గడుస్తున్న వేతనాలు అందక అప్పులు పుట్టక, పుట్టినా అప్పులు ఎప్పుడు చెల్లిస్తారని అప్పు ఇచ్చిన వారు వారి ఇల్లు దగ్గరకు వచ్చి గొడవలు చేస్తున్న ఏమి చెప్పలేక బాధను దిగమింగుకొని ఒక పూట తిని ఒక పూట తినక అప్పుల పాలయి వారితో నానాక మాటలు అనిపించుకుని వేరే గత్యంతరం లేక వేరే చోట పని దొరకక ఉన్నచోటనే సమయానికి డ్యూటీలకు హాజరవుతున్నారు.. ఒకవేళ అయిదు పది నిమిషాలు లేటుగా హాజరైనచో సూపర్వైజర్ల దగ్గర నుంచి కాంట్రాక్టర్లు, ఉన్నత అధికారుల వరకు వారికి చివాట్లు తప్పడం లేదు, విధులు నిర్వహిస్తున్న చోట పని ఒత్తిడి, ఇంటిదగ్గర అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక వచ్చి బ్రతుకుతున్న పారిశుధ్య కార్మికుల ని పారిశుధ్య కార్మికులకు ఏ నాయకుడు గాని ఏ అధికారి గాని దేవుడు రూపంలో వచ్చి వారి వేతనాలు సకాలంలో ఇప్పించి ఈ బానిస బ్రతకనుంచి వారికి విముక్తి కలిగించాలని పారిశుద్ధ కార్మికులు కన్నీటితో ప్రార్థిస్తున్నారు ప్రతినెలా వారి వేతనాల కోసం ఒక యుద్ధం చేయవలసి వస్తుంది. టిడిపి ప్రభుత్వంలో కూడా వైసిపి కాంట్రాక్టర్ దే హావా నడుస్తుంది పారిశుధ్య కార్మికులు ఏ అధికారిని కలిసిన ఏ నాయకుని కలిసిన కాంట్రాక్టర్లును ఏమి చేయలేని పరిస్థితి కాంట్రాక్టర్లు చెప్పిందే వేదం చేసేది చట్టమన్న చందంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు వారికి నచ్చిన వారిని పనిలో వుంచుకుంటూ నచ్చని వారిని విధుల నుంచి తొలగిస్తూ కొత్త వారి దగ్గర నుంచి డబ్బులు వసూళ్లు చేసినట్టు సమాచారం జిల్లా ఆస్పత్రి ఉండగా 85 మంది ఉండాలి కానీ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి మారిన తర్వాత ఇంకా సిబ్బంది పెరగాలి గాని 55 మందికి కుదించిన కాంట్రాక్టర్..కాంట్రాక్టర్ గురించి తెలిసిన జిల్లా సర్వోన్నతుధికారి ఇప్పటికే విచారణ చేపట్టినట్టు విశ్వసనీయవర్గాల సమాచారంఎప్పటికైనా అధికారులు గాని నాయకులు గాని స్పందించి కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకుని వెంటనే వారి వేతనాలు విడుదల చేసి వారిని ఆదుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# ఏపీపీఎస్సీ ఛైర్పర్సన్గా అనురాధ

## ఏపీపీఎస్సీ చైర్పర్సన్ విశ్రాంత ఐపీఎస్ అనురాధను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు.

అమరావతి,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): ఏపీపీఎస్సీ చైర్పర్సన్గా విశ్రాంత ఐపీఎస్ అనురాధను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హెూంశాఖ కార్యదర్శిగా అనురాధ బాధ్యతలు నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వం ఏపీపీస్సీ ఛైర్మన్ గా గౌతమ్సవాంగ్ను నియమించింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన రాజీనామా చేయడంతో కొన్ని నెలలుగా ఏపీపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో అనురాధను నియమిస్తూ సీఎస్ ఆదేశాలు జారీ చేశారు.



# నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం.. నిందితుడి అరెస్టు


## దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌరంపేటలో ఈనెల 12న నాలుగేళ్ల చిన్నారిపై యోగి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబం మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌరంపేటలో ఈనెల 12న నాలుగేళ్ల చిన్నారిపై యోగి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబం మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోక్సో చట్టం కింద ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, వైద్య నివేదికలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఈ కేసుపై దర్యాప్తు జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ డీసీపీ కోటిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లి తండ్రులు తమ పిల్లల్ని నిత్యం కనిపెట్టుకొని ఉండాలని వారు సూచించారు.

నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం.. నిందితుడి అరెస్టు

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌరంపేటలో ఈనెల 12న నాలుగేళ్ల చిన్నారిపై యోగి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబం మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.




అమరావతి,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా జగన్ పరామర్శలకు వెళ్లారా అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కనే జరిగిన అత్యాచారంపై కనీసం నోరు మెదపలేదన్నారు. జగన్ గుంటూరు పర్యటనపై స్పందించిన రాజేంద్రప్రసాద్ ఈ వ్యాఖ్యలు చేశారు."అధికారంలోకి వచ్చాక మీ బాబాయి హత్య గురించి నోరు విప్పలేదు. నేరపూరిత ఆలోచనలతో జగన్ ఐదేళ్ల పాటు పరిపాలన చేశారు. దళితులు, మైనార్టీలు, బీసీలు హత్యకు గురైనప్పుడు ఎప్పుడైనా జగన్ పరామర్శించారా..? పరామర్శల పేరుతో రాజకీయంగా మాపై బురద జల్లుతున్నారు. వరద బాధితులకు ఆయన ప్రకటించిన రూ.కోటి సాయం ఎక్కడ ఇచ్చారు. మరి ఇప్పుడు ప్రకటించిన రూ. 10 లక్షల సాయం జగన్ ఇస్తారా..? సహానపై దాడి చేసిన నవీన్ తల్లి తమ కుటుంబం వైకాపాలోనే ఉన్నట్లు చెప్పారు. కానీ జగన్ మాత్రం నిందితుడు తెదేపా వ్యక్తి అని అసత్యా ప్రచారం చేశారు. అరాచకాలు, మహిళలపై దాడులకు పాల్పడిన వారిని క్షమించము" అని విరుచుకుపడ్డారు.నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే గల్లా మాధవి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళలు, ఆడపిల్లల భద్రత విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. "హెూంమంత్రి నేరుగా వెళ్లి బాధితులను పరామర్శించి పరిహారం అందిస్తున్నారు. ప్రభుత్వంపై బురద చల్లడం కోసమే మీతో పాటు మీ పార్టీ నేతలు పని చేస్తున్నారు. 11మంది ఎమ్మెల్యేలు గెలిచిన చోట ఏం చేసున్నారో చెప్పాలి. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా శవాల చుట్టూ రాజకీయం చేయటం హాస్యాస్పదం. ఇదే కొనసాగిస్తే ఊరుకునేది లేదు" అని హెచ్చరించారు.

# గాంధీ ఆసుపత్రిలో నీటి కొరత.. ఆ ప్రచారంలో వాస్తవం లేదు : సూపరింటెండెంట్ రాజకుమారి

## సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నీటి కొరత ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమారి స్పష్టం చేశారు.




హైదరాబాద్,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో నీటి కొరత ఉందని జరుగుతున్న ప్రచారంలోవాస్తవం లేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజకుమారి స్పష్టం చేశారు. నీటి సమస్యతో సర్జరీలు జరగక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వస్తున్న వార్తలను ఆమె కొట్టిపారేశారు.ఆసుపత్రుల్లో రోగులకు సకాలంలో మంచినీరు అందిస్తున్నట్లు తెలిపారు. 20 ఏళ్ల క్రితం అమర్చిన మోటార్లు సరిగా పనిచేయకపోవడంతో వాటిని స్థానంలో ఆరు కొత్త మోటార్లను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కొత్త మోటర్లు ఏర్పాటుచేసే క్రమంలో పాతవాటిని కాసేపు నిలిపివేయడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు చెప్పారు. పాత మోటర్ల పనితీరు సరిగా లేనందున సమస్య తలెత్తిందని, వాటి స్థానంలో కొత్త మోటార్లను అమర్చి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీ ఆసుపత్రికి వైద్య కోసం వచ్చే రోగులు అపోహలను నమ్మవద్దని సూచించారు.

# పరువునష్టం దావా కేసులో వాంగ్మూలం ఇచ్చిన కేటీఆర్

## పరువునష్టం దావా కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు.

హైదరాబాద్, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): పరువునష్టం దావా కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు ఆయన స్టేట్మెంట్ను న్యాయస్థానం రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు ప్రతిష్టలు దెబ్బతిన్నాయని, పబ్లిసిటీ కోసమే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. కేటీఆర్ వెంట సాక్షులు దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, బాల్కసుమన్, మాజీ మంత్రి జగదీశడ్డి నాంపల్లి కోర్టుకు వచ్చారు. కేటీఆర్తో పాటు దాసోజు శ్రవణ్ వాంగ్మూలాలు నమోదు చేసిన నాంపల్లి కోర్టు.. మిగిలిన సాక్షుల వాంగ్మూలాలను ఈనెల 30న నమోదు చేయనుంది.



# రైలు ఢీకొని ఇద్దరు విద్యార్థులు మృతి

## రైలు ఢీకొని ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో జరిగిన ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది.

పీలేరు,అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్): రైలు ఢీకొని ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో జరిగిన ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీలేరు పట్టణం ఎస్కేడీ నగర్కు చెందిన కిరణ్కుమార్ (18) అనే విద్యార్థి మంగళవారం అర్ధరాత్రి తన స్నేహితుడైన యాసిన్ (17)తో కలిసి చిత్తూరు మార్గంలోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి కూర్చున్నాడు. అదే సమయంలో నాగర్ కోయిల్ నుంచి ముంబయి వైపు వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలు వీరిద్దరిని ఢీకొట్టింది. యాసిన్ అక్కడికక్కడే మృతి చెందగా.. కిరణ్కుమార్ తీవ్రంగాగాయపడ్డాడు. గమనించిన లోకో పైలట్.. రైలును ఆపి రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. కిరణ్కుమార్ను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ బాషా తెలిపారు. మృతుల వద్ద గంజాయి ప్యాకెట్లు లభించాయని, వారు గంజాయి మత్తులో ఉండి రైల్వేట్రాక్పై కూర్చోవడం కారణంగానే ప్రమాదం జరిగినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఇద్దరు విద్యార్థులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

